క్లుప్తంగా

పచ్చదనంపై ప్రత్యేక దృష్టిసారించాలి



మాట్లాడుతున్న ఆర్డీవో రమేశ్

తంగళ్లపల్లి: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆర్డీవో తంగళ్లపల్లి స్పెషల్ అధికారి ఎల్.రమేశ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా పచ్చదనంపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కే.లక్ష్మీనారయణ. ఎంపీవో మీర్జా బేగ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న మాల మహానాడు నాయకులు

చందుర్తి: ఢిల్లీలో ఈనెల 7,8,9వ తేదీల్లో జరిగే సామాజిక చైతన్య దీక్షలను విజయవంతం చేయాలని మాల మహానాడు మండల అధ్యక్షుడు నీరటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండలంలోని మూడపల్లి, చందుర్తిలో గురువారం చలో ఢిల్లీ సామాజిక చైతన్య దీక్షల కరపత్రాలను మండల అధ్యక్షుడు నీరటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నీరటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఢిల్లీలో జరిగే చైతన్య దీక్ష సభలకు మండలంలోని అన్నిగ్రామల నుంచి మాలమహానాడు సభ్యులు భారీసంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో చందుర్తి, మూడపల్లి గ్రామశాఖల అధ్యక్షులు మేడికాల తిరుపతి, సంటిబాబు, నీరటి చంద్రయ్య, సిరిగిరి కాంతారావు, పంబ ప్రభాకర్, రాగుల సుబ్రమణ్యం, జిల్లా నాయకులు రొద్ద రాంచంద్రం, కిరణ్, పండుగ శేఖర్, బత్తుల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే లక్ష్యం

ఎల్లారెడ్డిపేట: రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ బీసీసెల్ జిల్లా కార్యదర్శి కంచర్ల రాజు అన్నారు. మండలకేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు.

బాధ్యతలు స్వీకరణ

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా కే.దేవరాజు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు భూపాలపల్లి జిల్లాలో పనిచేసి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ ప్రిన్సిపాల్‌గా పనిచేసిన రాజేశ్వరరావు మానకొండూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బదిలీపై వెళ్లారు. కాగా బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్‌ను కళాశాల సిబ్బంది సన్మానించారు.

వీర్నపల్లి నాయబ్ తహసీల్దార్‌గా మారుతి రెడ్డి



వీర్నపల్లి: మండల నాయబ్ తహసీల్దార్‌గా మారుతి రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన నాయబ్ తహసీల్దార్ ఎలుసాని ప్రవీణ్ కుమార్ జిల్లా కలెక్టరేట్‌కు బదిలీకాగా, ముస్తాబాద్‌లో నాయబ్ తహసీల్దార్ విధులు నిర్వహించిన మారుతి రెడ్డి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సంధర్భంగా బాధ్యతలు చేపట్టిన నాయబ్ తహసీల్దార్‌కు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

నేడు స్పాట్ అడ్మిషన్లు

తంగళ్లపల్లి: మండలంలోని ఇందిరమ్మకాలనీ గ్రామం తెలంగాణ గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో ఖాళీగా ఉన్న తరగతుల్లో శుక్రవారం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. తరగతులవారీగా ఐదో తరగతిలో 3, ఆరు-5, ఏడు-9, ఎనిమిది-10, తొమ్మిది-18, ఇంటరీమ్డియట్ బైపీసీ-1, ఎంపీసీ-12, ఏఅండ్‌టీ-8 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. గిరిజన బాలికలు మాత్రమే అర్హులని, శుక్రవారం ఉదయం 10 గంటలనుంచి సాయంత్రం 4 గంటల వరకు స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయన్నారు. మరిన్ని వివరాలకు 8333925362 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

తంగళ్లపల్లి: మండలంలోని గోపాల్‌రావుపల్లె గ్రామ రైతులు గురువారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతు నాయకుడు మిరాల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రైతు రుణమాఫీలో భాగంగా రూ.1.50 లక్షలు మాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణ కోసమే మార్షల్ ఆర్ట్స్



మాట్లాడుతున్న ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి



కరాటే విన్యాసాలు చేస్తున్న విద్యార్థినులు

- వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి
- విద్యార్థినులకు స్వీయ రక్షణపై అవగాహన

వేములవాడఅర్బన్: విద్యార్థినులు ఆత్మరక్షణ కోసం కోసం మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని వేములవాడ ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి అన్నారు. వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మీవీధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మహిళల రక్షణ కోసం నిర్వహిస్తున్న జ్వాల 2 కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు స్వీయ రక్షణపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రన్నింగ్, వ్యాయామం , కరాటే మార్షల్ ఆర్ట్స్ వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. కేజీబీవీ విద్యార్థినులకు తమవంతు సహకారం ఎల్లప్పుడు అందిస్తామన్నారు. అత్యవసర సమయాల్లో వేములవాడ పోలీస్ అండగా ఉంటుందాన్నారు. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన విన్యాసాలు అకట్టుకున్నాయి. ఇటీవల మంచిర్యాల జిల్లాలో జరిగిన జాతీయ కరాటే పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను అభినందించారు. కార్యక్రమంలో వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్, ఎస్సై అంజయ్య, కరాటే మాస్టర్ ఎం.ఎ మన్నాన్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం



కోనరావుపేటలో అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి



రుద్రంగి: అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్ వైజర్ మమత

సిరిసిల్లటౌన్: తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని అంగన్‌వాడీ టీచర్ల ప్రచారం చేపట్టారు. ప్రపంచ తల్లిపాల దినోత్సవం సందర్భంగా గురువారం సిరిసిల్ల గణేశ్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తల్లిపాల విశిష్టతపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. పబ్లిక్‌హెల్త్ మేనేజర్ వాణి, అంగన్‌వాడీ కార్యకర్త వింధ్యారాణి, ఏఎన్‌ఎం వనజ, ఆశావర్కర్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: తల్లిపాలే చిన్నారులకు మేలని వైద్యాధికారి వేణుమాధవ్ అన్నారు. మండలంలోని కొలనూర్, ధర్మారం, మామిడిపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో, కోనరావుపేట ఆరోగ్యకేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఆయా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యత గురించి గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యుడు అఖిల్, సూపర్‌వైజర్ మెర్సీ, ఏఎన్‌ఎంలు సరిత, వరమ్మ, సుప్రజ, తిరుమల, కార్యదర్శి సతీశ్, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, మల్లీశ్వరి, రమాదేవి, అరుణ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగి: తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠమని ఐసీడీఎస్ సూపర్ వైజర్ మమత పేర్కొన్నారు. చింతామణి తండా, రూప్లానాయక్ తండా, కొచ్చగుట్టతండా, మానాల రెండో అంగన్‌వాడీ కేంద్రాల్లో వీహెచ్ ఎస్ఎన్‌డీ ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ లక్ష్మి ప్రసన్న, అంగన్‌వాడీలు, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మత్స్యశాఖ అధికారి బదిలీ

- జిల్లా ఇన్‌చార్జి మత్స్యశాఖ అధికారిగా వరదారెడ్డి

బోయినపల్లి: జిల్లా మత్స్యశాఖ అధికారి డి.శివప్రసాద్ ఖమ్మం జిల్లాకు బదిలీ అయ్యారు. సిరిసిల్ల జిల్లా ఇన్‌చార్జి మత్స్యశాఖ అధికారిగా వరదారెడ్డి నియమితులయ్యారు. వరదారెడ్డి కామారెడ్డి జిల్లా నుంచి రాజన్నసిరిసిల్లకు వచ్చారు. వరదారెడ్డికి సిరిసిల్లతోపాటు సిద్దిపేట జిల్లా మత్స్యశాఖ ఇన్‌చార్జి అధికారిగా బాధ్యతలు ఇచ్చినట్లు సమాచారం.

సీఎం దిష్టిబొమ్మ దహనం



సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

వేములవాడ: సీఎం రేవంత్‌రెడ్డి మహిళా ఎమ్మెల్యేల పట్ల అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. సీఎం డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు సముచిత స్థానం కల్పించింది కాంగ్రెస్సే



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

సిరిసిల్ల అర్బన్: మహిళలకు సముచిత స్థానం కల్పించింది కాంగ్రెస్ పార్టీయేనని కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ చక్రధర్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మహిళా గవర్నర్‌ను ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవకుండా అవమానపరిచింది బీఆర్‌ఎస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. మీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీఆర్‌ఎస్‌లోకి తీసుకోలేదా అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వైద్య శివప్రసాద్, యెళ్ల లక్ష్మీనారాయణ, సత్తు శ్రీనివాస్ రెడ్డి, కటకం రాజు, పొన్నం లక్ష్మణ్ గౌడ్, చోటు, రవి, తిరుపతి, శ్రీనివాస్ యాదవ్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్‌ఎస్' తీరు సరికాదు



కల్లూరి చందన

సిరిసిల్లటౌన్: అక్క అంటూ ఆప్యాయంగా సంభోదిస్తే.. సీఎంపై నిందలు వేస్తూ బీఆర్‌ఎస్ నాయకులు రాద్ధాంతం చేస్తున్నారనాజ మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కల్లూరి చందన అన్నారు. గురువారం ఆమె పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ మహిళా ఎమ్మెల్యేలను అక్కలు అంటూ సంబోధించినా రాజకీయ కక్షతో సీఎం దిష్టిబొమ్మలు దహనం చేయడం హాస్యాస్పదమన్నారు. ప్రజారంజకమైన కాంగ్రెస్ పాలనను చూసి బీఆర్‌ఎస్ ఓర్వలేకపోతుందని వ్యాఖ్యానించారు.

సన్మానం

బోయినపల్లి: బోయినపల్లి పశువైద్యాధికారిగా సేవలందించిన డాక్టర్ రమేశ్ కుంభోజుకు మండలంలోని పలు గ్రామాల ప్రజలు గురువారం ఘనంగా వీడ్కోలు పలికారు. బోయినపల్లి, బూర్గుపల్లి, తడగొండ, గుండన్నపల్లి తదితర గ్రామాల పాడి రైతులు పలువురు ఎవరికి వారు స్వచ్ఛందంగా వచ్చి రమేశ్ డాక్టర్ సత్కరించారు.

సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం



మాట్లాడుతున్న ఖాసీం

సిరిసిల్లఅర్బన్: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి తీర్పును స్వాగతిస్తున్నామని విప్లవ రచయితల సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ ఖాసీం పేర్కొన్నారు. సిరిసిల్లలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు ఖానాపురం లక్ష్మణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్సీ కులాలలో ఉన్న అసమానతలను తొలిగించడానికి వర్గీకరణపై మందకృష్ణ మాదిగ 30 ఏళ్లుగా పోరాటం చేశారన్నారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఈ అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు పెట్టి పాత వర్గీకరణ చట్టాన్ని సవరించాలని కోరారు. నాయకులు ఎలగందుల భిక్షపతి, కమలాకర్, శ్రీనివాస్, కృష్ణం రాజు, రవి, రాజు, అశోక్ పాల్గొన్నారు.

'నాస్'పై అవగాహన

గంభీరావుపేట: మండలకేంద్రంలోని కేజీ టు పీజీ ప్రాంగణంలో గురువారం నాస్ (జాతీయ సాధన సర్వే)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మూడో తరగతి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులకు సంబంధించి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. మండల నోడల్ అధికారి గంగారాం ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. అనంతరం ఇటీవల పదోన్నతిపై మండలానికి వచ్చిన ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎంలకు సన్మానించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బాల ఎల్లయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్, వర్షన్‌నాయక్, మంజుల, సత్యనారాయణ పాల్గొన్నారు.

చికెన్‌సెంటర్ల తనిఖీ

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని చికెన్ సెంటర్లను గ్రామ పంచాయతీ కార్యదర్శి గురువారం తనిఖీ చేశారు. చికెన్‌సెంటర్ల నిర్వహణపై తగు సూచనలు చేశారు. కోళ్ల జాలులతో వాసన వస్తోందని, దోమలు, కుక్కలు బెడద ఎక్కువైందన్న స్థానికుల ఫిర్యాదు మేరకు ఆయన తనిఖీలు చేపట్టారు.

సంక్షిప్త వార్తలు

దాడి చేసిన వ్యక్తి రిమాండ్

ఎల్లారెడ్డిపేట: పొలం విషయంలో ఒకరిపై కర్రతో దాడి చేసి గాయపరిచిన వ్యక్తిని గురువారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు. మండలంలోని దేవునిగుట్టతండాకు చెందిన మాలోత్ కిషన్, బానోత్ ప్రసాద్ పొలంలో పనిచేస్తుండగా.. గట్టు విషయంలో దేవునిగుట్టతండాకు చెందిన తెజావత్ రాజు కర్రతో కిషన్‌పై దాడి చేశాడు. తీవ్రంగా గాయపడ్డ కిషన్ ఆస్పత్రిలో చికిత్స పొందగా.. బాధితుడి భార్య శోభ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. తెజావత్ రాజును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

చందుర్తి: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం .. ఆశిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన తిరుపతిరెడ్డి పనినిమిత్తం బైక్‌పై మర్రిగడ్డ గ్రామానికి వెళ్లాడు. తిరిగి వస్తుండగా చందుర్తి -మర్రిగడ్డ గ్రామాల మధ్య పెట్రోల్ బంక్ వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడ్డాడు. ఈ ఘటనలో తలకు తీవ్రగాయాలుకాగా బ్లూ కోల్ట్స్ పోలీసులు అంబులెన్స్‌లో వేములవాడ ఆస్పత్రికి తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

5 నుంచి అధ్యాత్మిక కార్యక్రమాలు

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని సత్సంగ సదనంలో ఈనెల 5 నుంచి గీత అధ్యాత్మిక కార్యక్రమాలు ప్రారంభమవుతాయని సదనం అధ్యక్షుడు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి తెలిపారు. సత్సంగ సదనం వ్యవస్థాపకుడు సరస్వతి గోవిందరాజు మూడవ అద్మిక కార్యక్రమాలు ఈనెల 10న జరుగుతాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.

ఘనంగా సన్మానం

సిరిసిల్ల క్రైం: సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్‌లో ఉన్న 17వ బెటాలియన్ ఆర్ఎస్ఐ విజయశంకర్ గురువారం ఉద్యోగ విరమణ పొందారు. కమాండెంట్ ఎస్.శ్రీనివాసరావు సన్మానించి శుభాకాంక్షలను తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ రాందాస్, విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

బీఆర్‌ఎస్ నాయకుడి ఆత్మహత్యాయత్నం

వేములవాడ: బీఆర్‌ఎస్ పార్టీ మహిళా ఎమ్మెల్యేలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను వేములవాడలోని తెలంగాణచౌక్‌లో దహనం చేస్తుండగా పట్టణానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు మైలారం రాము ఆత్మహత్యాయత్నానికి యత్నించాడు. దీంతో అక్కడే ఉన్న సహచర బీఆర్‌ఎస్ నాయకులు నిమ్మశెట్టి విజయ్, శ్రీకాంత్ గౌడ్ కిరోసిన్ బాటిల్‌ను లాక్కొని అక్కడి నుంచి తరలించారు.

నేటినుంచి కుంకుమార్చన

సిరిసిల్లకల్చరల్: పట్టణంలోని హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం నుంచి వారం రోజుల పాటు కోటి ఎనిమిది లక్షల కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు రాచ విద్యాసాగర్ గురుస్వామి తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఎలాంటి రుసుం లేకుండా పూజా సామగ్రి సైతం ఆలయ కమిటీ ఉచితంగా అందజేస్తుందన్నారు. సమావేశంలో సురేశ్, గడ్డం భగవాన్, బొప్ప దేవయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల కన్వీనర్‌గా శ్రీనివాస్

ఇల్లంతకుంట: మండల బీజేపీ కన్వీనర్‌గా దేశెట్టి శ్రీనివాస్‌ను నియమిస్తూ జిల్లా బీజేపీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలపార్టీ కన్వీనర్ దేశెట్టి శ్రీనివాస్‌గా ఎన్నికకావడం పట్ల కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

చికిత్స పొందుతూ మృతి

ఎల్లారెడ్డిపేట: మండలంలోని సింగారం గ్రామానికి చెందిన ముత్యాల చంద్రం (35) అనారోగ్యంతో మృతిచెందాడు. కొంతకాలంగా అనారోగ్యానికి గురైన చంద్రం ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

బీఆర్‌ఎస్ మహిళా ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాలి



మాట్లాడుతున్న మ్యాకల ఎల్లయ్య

చందుర్తి: బీఆర్‌ఎస్ మహిళా ఎమ్మెల్యేలను కించపర్చేలా మాట్లాడిన సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి పక్షాలను టార్గెట్ చేస్తూ వ్యక్తిగత దూషణలకు దిగజారడం సరికాదన్నారు. సమావేశంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, బీఆర్‌ఎస్ యువజన విభాగం నియోజకవర్గ ఇన్‌చార్జి ఈర్లపెల్లి రాజు, నాయకులు బైరగోని రమేశ్, లింగంపల్లి కరుణాకర్, మాదాసు ప్రసాద్, మారుపాక సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు హెల్త్‌కార్డుల పంపిణీ



హెల్త్ కార్డులు అందజేస్తున్న అధ్యక్షుడు సదానందం, వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు పీవీ రాజ్‌కుమార్

వేములవాడ: వేములవాడ బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదులకు వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు పీవీ రాజ్‌కుమార్ గురువారం హెల్త్ కార్డులలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయవాదులకు హెల్త్‌కార్డు ఎంతో ఉపయోగకరమని, ఏమైనా అనారోగ్య సమస్యలు హెల్త్ కార్డు ఉపయోగించుకొని ఆర్థికభారాన్ని తగ్గించుకోవచ్చన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి అవధూత రజనికాంత్, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, రేగుల దేవేందర్, పిట్టల మనోహర్, కే విద్యాసాగర్‌రావు, పొత్తూరి అనిల్‌కుమార్, వేముల సుధాకర్‌రెడ్డి, గడ్డం సత్యనారాయణరెడ్డి, మనోహర్, తిరుపతి తదితరులు ఉన్నారు.

సీఎం దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకున్న పోలీసులు



బోయినపల్లి: ఎస్సైతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

బోయినపల్లి: ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిని అసెంబ్లీలో అవమానించారని పేర్కొంటూ మండలకేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనానికి యత్నించిన బీఆర్‌ఎస్ నాయకులను గురువారం పోలీసులు అడ్డుకున్నారు. అంబేద్కర్ చౌరస్తాలో పలువురు బీఆర్‌ఎస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసేందుకు యతన్నించగా ఎస్సై పృథ్వీదర్ ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకున్నారు.

మహిళా ఎమ్మెల్యేలను అవమానించారు
: మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

అసెంబ్లీలో సీఎం, డిప్యూటీ సీఎంలు మహిళా ఎమ్మెల్యేలను అవమానించారని ఇది సరికాదని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, నాయకులు నిమ్మ శ్రీనివాసరెడ్డి, గుంటి శంకర్, నల్లగొండ అనీల్, ముద్దం రవి, మల్లారెడ్డి, బత్తిని కమల్, ఈడుగు స్వామి తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట: మహిళా ఎమ్మెల్యేలను అవమానపరిచారని ఆరోపిస్తూ బీఆర్‌ఎస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం సరికాదని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. గురువారం వారు మాట్లాడారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య, పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, జిల్లా కార్యదర్శి లింగం గౌడ్, నాయకులు చెన్ని బాబు, రాంరెడ్డి, రవి పాల్గొన్నారు.

అనంతగిరి రిజర్వాయర్‌లోకి నీటిని ఎత్తిపోయాలి



మాట్లాడుతున్న సిద్ధం వేణు

ఇల్లంతకుంట: మధ్య మానేరులోకి ఎల్లంపల్లి ప్రాజెక్టు నీరు చేరుతుండడంతో నీటిమట్టం పెరిగిందని వాటిని అనంతగిరి ప్రాజెక్టులోకి ఎత్తిపోయాలని మండల జెడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు అన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. యాసంగి పరిస్థితిని ఖరీఫ్‌లో రానీయవద్దని, ఎమ్మెల్యే నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడి మధ్యమానేరు నుంచి నీటిని అనంతగిరి ప్రాజెక్టులోకి ఎత్తిపోయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు బుర్ర సూర్య గౌడ్, ఇల్లంతకుంట టౌన్ అధ్యక్షుడు కూనబోయిన రఘు తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల పరిరక్షణకు కృషిచేయాలి



మాట్లాడుతున్న నాయకులు

తంగళ్లపల్లి: హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ హమీద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మానవ హక్కుల రక్షణకోసం కృషిచేయాలన్నారు. ప్రతి ఒక్కరికీ హ్యూమన్ రైట్స్ గురించి వివరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట అక్బర్, జనరల్ సెక్రటరీ హనీఫ్, నవీన్, మహిళా అధ్యక్షురాలు షాహిదా బేగం, యూత్ అధ్యక్షుడు రాగుల ప్రశాంత్, జిల్లా కార్యదర్శి దాసరి వెంకటేశం, జిల్లా కోఆర్డినేటర్ మంత్రి రాంప్రసాద్, కోడం మైసయ్య, కొండ బాలకిషన్, జక్కుల అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక



వేములవాడ: పట్టణంలోని మహాలక్ష్మి ముదిరాజ్ అసోసియేషన్ కార్యవర్గాన్ని సభ్యులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రేగుల రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా గొట్టం శివకుమార్, ఉపాధ్యక్షుడిగా రమేశ్‌బాబు, గౌరవాధ్యక్షుడిగా గొట్టం అంజయ్య, కోశాధికారిగా కొలకాని దినేశ్, ముఖ్య సలహాదారులుగా మామిండ్ల దేవ య్య, కొలకాని రాజు, మామిండ్ల కనకయ్య, పిల్లి మధు, కమిటీ సభ్యులుగా గొట్టం శంకర్, ఎదుల అశోక్, మామిండ్ల గంగరాం, గూళ్లపోశయ్య, మామిండ్ల అంజయ్య, తునికి చంద్రయ్య, మల్లేవేని శ్రీ నివాస్, వెంకటిని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు.

ఆర్థికసాయం అందజేత



తంగళ్లపల్లి: మండలంలోని మండెపల్లి గ్రామ పంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్‌గా (ట్రాక్టర్ డ్రైవర్) పనిచేస్తున్న నక్క బాలరాజు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబానికి గురువారం ఆర్థికసాయం అందించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ రూ.10 వేలు బాధిత కుటుంబానికి అందజేశారు. జీపీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలోని మంగళ్లపల్లి గ్రామానికి చెందిన నంది సత్తయ్య ఇటీవల మృతిచెందగా మున్నూరుకాపు సంఘం ఆధర్యంలో రూ.5వేలు ఆర్థిక సాయంగా అందించారు. కార్యక్రమంలో లక్ష్మణ్, సురేశ్, అంజయ్య, మహేశ్, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన రైతుకు పరామర్శ



రైతును పరామర్శిస్తున్న ఆగయ్య

ఎల్లారెడ్డిపేట: పోడుభూమి సాగు విషయంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ వీర్నపల్లి మండలం బాబాయ్ చెరువుతండాకు చెందిన గిరిజన రైతు అజ్మీర రాజును బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య గురువారం పరామర్శించారు. బీఆర్‌ఎస్ వీర్నపల్లి మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, పార్టీ నాయకులు ఉన్నారు.

యాదవ సంఘం భవనానికి రూ.5లక్షలు

మండల కేంద్రంలో యాదవ సంఘం నిర్మాణానికి రాజ్యసభ సభ్యుడు కేతిరెడ్డి సురేష్‌రెడ్డి నిధుల నుంచి రూ.5లక్షలు మంజూరుకాగా.. ఆ ప్రొసీడింగ్స్‌ను బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య సంఘం సభ్యులకు గురువారం అందించారు. సింగిల్‌విండో చైర్మన్ కృష్ణారెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎడ్ల సందీప్, నాయకులు పందిర్ల పర్శరాములు, గంట బాలాగౌడ్, బాధ రమేశ్, చందనం శివరామకృష్ణ, దొనుకుల కల్యాణ్, శ్రీకాంత్, మానుక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.